GSTIN-NO:36FKPSI308P1ZX

epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 103 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం 20-12-2024 | పేజీలు : 3

అంబేడ్కర్‌ను అవమానించిన అమిత్‌షా

-దృష్టి మళ్లించేందుకే బీజేపీ కుట్ర

- దేశవ్యాప్తంగా ఉద్యమిస్తాం:ఖర్గే

టి మీడియా, డిసెంబర్ 19, ఢిల్లీ బ్యూరో: అంబేడ్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమిస్తామని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు. అంబేడ్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యల వ్యవహారం నుంచి దృష్టి మళ్లించేందుకే బీజేపీ ప్రతిస్తోందని ఆరోపించారు. ఈ వ్యవహారంలో అమిత్ షాను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారని. కానీ, అది జరగదని తెలిసే తాము నిరసనలు చేసినట్లు ఖర్గే తెలిపారు. ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.

పార్లమెంట్ వద్ద ఉద్రిక్తత

- **బీజేపీ ఎంపీ ఆరోపణలు**
- **నన్ను బెదిరించారు, నెట్టేశారు:రాహుల్**

టి మీడియా, డిసెంబర్ 19 , ఢిల్లీ బ్యూరో: :అధికార, ప్రతిపక్షాల మధ్య అంబేడ్కర్ అంశం మరింత రాజుకుంది. ఇరుపక్షాలు పార్లమెంటు ఆవరణలో పోటాపోటీ ఆందోళన నిర్వహించాయి. ఈ క్రమంలో ఒడిశా బీజేపీ ఎంపీ ప్రతాప్ సారంగి గాయపడడం వివాదాస్పదమైంది. బీజేపీ, ప్రతిపక్ష నేతల కారణంగా పార్లమెంట్ ప్రాంగణంలో నెలకొన్న గందరగోళ సమయంలో రాహుల్ తనను అసౌకర్యానికి గురిచేసినట్లు బీజేపీ ఎంపీ ఫంగ్నోన్ కొన్యాక్ తీవ్ర ఆరోపణలు చేశారు. దీనిపై రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

అసలేం జరిగిందంటే?

అధికార పక్షం ఎంపీలను ప్రతిపక్షాలు అడ్డుకునే సమయంలో బీజేపీ ఎంపీ ప్రతాప్ చంద్ర సారంగి, ముకేశ్ రాజ్‌పుత్ కింద పడిపోయారు. దీంతో వీరిద్దరిని హుటాహుటిన రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రికి తరలించారు. 'నేను మెట్ల వద్ద నిల్చొని ఉండగా రాహుల్ గాంధీ ఓ ఎంపీని నెట్టేశారు. ఆయన వచ్చి నాపై పడటం వల్ల కింద పడిపోయాను. దీంతో గాయపడ్డాను' అని ప్రతాప్ చంద్ర సారంగి ఆరోపించారు.

'బీజేపీ ఎంపీలు నన్ను బెదిరించారు, నెట్టేశారు'

ఎంపీలను నెట్టివేసిన ఘటనపై కాంగ్రెస్ ఎంపీ, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. పార్లమెంట్‌లోకి వెళ్తుండగా తనను బీజేపీ ఎంపీలు అడ్డుకున్నారని, అలాగే బెదిరించారని రాహుల్ గాంధీ ఆరోపించారు. అలాగే తనను అధికార పక్ష సభ్యులు తనను నెట్టివేశారని

ఆరోపించారు.- రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీ.

గాయపడిన ఎంపీలను మోదీ ఫోన్ కాల్

మరోవైపు పార్లమెంట్ వద్ద జరిగిన ఉద్రిక్తతలో గాయపడి రామ్?మనోహర్ లోహియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీజేపీ ఎంపీలు ప్రతాప్ చంద్ర సారంగి, ముకేశ్ రాజ్‌పుత్‌కు ప్రధాని మోదీ ఫోన్? చేసి పరామర్శించారు. వారి ప్రస్తుతం వారి ఆరోగ్యం పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. గాయపడిన ఎంపీలను కేంద్రమంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, ప్రహ్లాద్ జోషి, టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ఐసీయూలో చికిత్స ఎంపీలు సారంగి, ముకేశ్‌కు ఐసీయూలో చికిత్స అందిస్తున్నట్లు ఆర్ఎంఎల్ ఆసుపత్రి డాక్టర్ అజయ్ శుక్లా తెలిపారు. ఇద్దరికీ తలపై గాయాలైనట్లు చెప్పారు. ఎంపీ సారంగికి తలపై కుట్లు వేశామన్నారు. స్పృహకోల్పోయిన ఎంపీ ముకేష్ రాజ్‌పుత్ స్పృహలోకి వచ్చారని వివరించారు. ఆయనకి బీపీ ఎక్కువగా ఉందన్నారు. పరీక్షలు చేశామని లక్షణాల ఆధారంగా చికిత్స కొనసాగుతోందని డాక్టర్ శుక్లా వెల్లడించారు.

రాహుల్ అబద్దాలు చెబుతున్నారు

రాహుల్ గాంధీని బీజేపీ ఎంపీలు నెట్టివేస్తే, అధికార పక్ష ఎంపీ ప్రతాప్ చంద్ర సారంగి ఎలా గాయపడ్డారని బీజేపీ పార్లమెంట్ సభ్యుడు జగదాంబికా పాల్ ప్రశ్నించారు. రాహుల్ గాంధీ అబద్దాలు చెబుతున్నారని, ఆయన తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

'కావాల్సినంత ప్లేస్ ఉంది- అలా వెళ్లొచ్చు కదా'

అలాగే రాహుల్ గాంధీ పార్లమెంట్ లోపలి వెళ్లడానికి కావాల్సినంత స్థలం ఉందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. కానీ రాహుల్ అలా వెళ్లలేదని ఆరోపించారు. రాహుల్ బీజేపీ ఎంపీ సంబిత్ పాత్రను సైతం నెట్టివేశారని అన్నారు. సీసీటీవీ ఫుటేజీని తనిఖీ చేస్తే ఏం జరిగిందో అందరికీ తెలుస్తుందని పేర్కొన్నారు.

బౌతిక హింసకు దిగారు'

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నెట్టివేయడం వల్ల ఇద్దరు అధికార పక్ష ఎంపీలు గాయపడ్డారని కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ ఆరోపించారు. నిరసన తెలిపే హక్కు ఎంపీలందరికీ ఉంటుందని, కానీ రాహుల్ గాంధీ భౌతిక హింసకు పాల్పడ్డారని విమర్శించారు. బీఆర్ అంబేద్కర్‌కు కాంగ్రెస్ ఎప్పుడూ అవమానిస్తూనే ఉందని ఆరోపించారు. ఆస్పత్రి నివేదిక ప్రకారం ఘటనకు కారణమైన వారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఓఆర్ఆర్ టోల్ టెండర్లపై సిట్ విచారణ

- అసెంబ్లీలో రేవంత్ రెడ్డి ప్రకటన

టి మీడియా, డిసెంబర్ 19 , హైదరాబాద్ బ్యూరో: ఓఆర్ఆర్ టోల్ టెండర్లపై సిట్‌ను ఏర్పాటు చేస్తామని అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సభలో ఔటర్ రింగ్ రోడ్డు టోల్ కాంట్రాక్ట్‌పై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఔటర్‌రింగ్ రోడ్డును ఆయాచితంగా, అప్పనంగా ఎవరికో అప్పగించారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. లీజ్? మీద విచారణ జరపాలని హరీశ్‌రావు కోరటం అభినందనీయమన్నారు. టెండర్లపైవిచారణ జరిపేందుకు సిట్‌ను ఏర్పాటు చేస్తామని సీఎం వెల్లడించారు.



మంత్రివర్గంలో చర్చించి విధివిధానాలు రూపొందిస్తామని తెలిపారు. చాలా రోజుల నుంచి ఓఆర్ఆర్‌పై చర్చ జరుగుతోంది. ఎన్నికల కంటే ముందు హడావుడిగా సరైన విధివిధానాలు అవలంబించకుండా టెండర్ ప్రాసెస్‌ను డీవియేట్ చేసి కొద్ది మంది వ్యక్తులకు ఆయాచిత లబ్ధి చేకూర్చడానికి ఔటర్ రింగ్‌రోడ్డును అప్పజెప్పారని సమాజమంతా, రాష్ట్రమంతా దీనిపై తీవ్ర చర్చ జరిగింది. ఔటర్‌రింగ్ రోడ్డు లీజ్ మీద విచారణ జరపాలని హరీశ్‌రావు కోరటం అభినందనీయం. ప్రధాన ప్రతిపక్షం కోరిక మేరకు ఓఆర్ఆర్ టెండర్?కు సంబంధించి ఈ సభ సభ్యులందరి ఆమోదంతో విచారణకు ఆదేశిస్తున్నా" - రేవంత్ రెడ్డి, సీఎం హైదరాబాద్ విశ్వనగరంగా ఎదగడానికి కారణం కాంగ్రెస్ : హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా రాణించడానికి కారణం కృష్ణా - గోదావరి నదీ జలాలు, ఓఆర్ఆర్, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, హైదరాబాద్ మెట్రో రైలు, ఫార్మా, ఐటీ కంపెనీలు, శాంతి భద్రతలు కాపాడటం, మత సామరస్యం పెంపొందించడమేనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. భాగ్యనగరం విశ్వనగరంగా ఎదుగుతుందంటే అందుకు కారణం కాంగ్రెస్ పార్టీయేనని వివరించారు. ఔటర్ రింగ్ రోడ్డు, శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వల్ల రాష్ట్ర ఆదాయం పెరిగిందన్నారు. వైఎస్ఆర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వలన రాష్ట్ర ముఖచిత్రమే మారిపోయిందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హస్తం పార్టీ తీసుకున్న విధానపరమైన నిర్ణయాల వల్ల రాష్ట్ర ఆదాయం పెరిగిందన్నారు. ఎన్నికల ముంగిట ఔటర్ రింగ్ రోడ్డును 30 సంవత్సరాల పాటు లీజుకు ఇవ్వటంపై రాష్ట్రంలో తీవ్ర చర్చ జరిగిందని తెలిపారు. ఔటర్ రింగ్‌రోడ్డు లీజు టెండర్లపై విచారణ జరిపించేందుకు సిట్ (స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్)ను ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

మాజీ మంత్రి కేటీఆర్‌పై కేసు నమోదు

-ప్రభుత్వ నిధులు దుర్వినియోగం

టి మీడియా, డిసెంబర్ 19 , హైదరాబాద్ బ్యూరో: తెలంగాణ పాలిటిక్స్‌లో అతిపెద్ద సంచలనం.. మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావుపై కేసు నమోదు అయ్యింది. ఫార్ములా-ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేశారంటూ ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. కేటీఆర్‌పై నాలుగు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. 13(1)రూ, 13(2) పీసీ యాక్ట్ కింద కేసులు నమోదు అయ్యాయి. మరో రెండు కేసులు 409, 120బీ సెక్షన్లను చేర్చారు .నాలుగు సెక్షన్లు నాన్‌బెయిలబుల్ కేసులే పెట్టిన ఏసీబీ అధికారులు, రూ-1గా కేటీఆర్, రూ-2గా అప్పటి మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్,రూ-3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బిఎల్ఎన్ రెడ్డి పేర్లను చేర్చారు. అధికార దుర్వినియోగం కింద ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసినట్లు ఏసీబీ పేర్కొంది. మాజీ మంత్రి కేటీఆర్‌పై విచారణకు ఇటీవల గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇవ్వడంతో..ఈ వ్యవహారంపై దర్యాప్తు చేపట్టాలని సీఎస్ శాంతి కుమారి ఏసీబీకి లేఖ రాశారు. దీంతో తాజాగా ఏసీబీ అధికారులు కేటీఆర్‌పై కేసులు నమోదు చేశారు. ఆర్ బిఐ మార్గదర్శకాలకు విరుద్దంగా నిధులు బదలాయింపు చేసినట్లు ఆరోపించింది. భారతీయ కరెన్సీలో విదేశీ సంస్థకు రూ.46 కోట్ల మేర నిధులు చెల్లించినట్లు ప్రస్తావించింది. అనుమతి లేకుండా చెల్లించడంపై రూ.8 కోట్ల పెనాల్టీని రాష్ట్ర ప్రభుత్వం చెల్లించింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పెనాల్టీ చెల్లింపు జరిపింది. పెనాల్టీతో ఈ రేస్ స్కామ్ తో బట్టబయలు అయ్యింది. రాష్ట్ర కేబినెట్ అనుమతి లేకుండా సొంత నిర్ణయంతో హెచ్ ఎండీఏ బోర్డు నుంచి కేటీఆర్ ఆదేశాలతో డబ్బులు చెల్లించారు అధికారులు. అంతేకాదు గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ అనుమతి లేకుండా ఆదేశాలు ఇచ్చినట్లు ఏసీబీ పేర్కొంది. ఫైనాన్స్ సెక్రటరీ క్లియరెన్స్ లేకుండానే నిధుల విడుదల అయ్యినట్లు గుర్తించారు. ఎన్నికల కోడ్ ఉన్న సమయంలో ఎవరి అనుమతి లేకుండానే చెల్లింపులు జరిపినట్లు ఏసీబీ పేర్కొంది.

షిర్డీ సాయి విగ్రహానికి 3డీ స్కానింగ్

- ఆలయం మూసివేత

షిర్డీ సాయిబాబా సంస్థాన్ కీలక నిర్ణయం

టి మీడియా, డిసెంబర్ 19 , షిరిడీ : షిర్డీలోని సాయిబాబా పాలరాతి విగ్రహానికి కచ్చితమైన ప్రతిరూపాన్ని భవిష్యత్తులో తయారు చేసేందుకు వీలుగా- సాయినాథుని విగ్రహాన్ని త్రీడీ స్కానింగ్ చేయనున్నారు. 70ఏళ్ల క్రితం ఇటాలియన్ మార్బుల్?తో తయారు చేసిన ఈ విగ్రహం ప్రస్తుత పరిస్థితిని కచ్చితంగా అంచనా వేసేందుకు డిసెంబర్ 20న త్రీడీ స్కానింగ్ చేయనున్నట్లు సాయిబాబా సంస్థాన్ తెలిపింది.

నీళ్లు, పాలతో అభిషేకం వల్ల!

సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠానంతరం పాలు, నీళ్లతో అభిషేకం చేస్తున్నారు. దీంతో విగ్రహం క్రమంగా దెబ్బతినడాన్ని సాయిబాబా సంస్థాన్ అధికారులు గమనించారు. పాలరాయి సహజంగా చల్లగా ఉంటుంది. కాబట్టి వేడి నీరు, పెరుగు, పాలు వల్ల విగ్రహం దెబ్బతింటుందని సాయిబాబా సంస్థాన్ ఆలయ అధికారులకు నిపుణులు వివరించారు. విగ్రహం దెబ్బతినకుండా ఉండేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. అందుకు తగ్గట్టుగానే జాగ్రత్తలు తీసుకోవడం మొదలుపెట్టారు అధికారులు. అయినప్పటికీ సాయిబాబా విగ్రహం కాలక్రమేణా దెబ్బతింటున్నట్లు వెల్లడైంది.

సాయి విగ్రహం త్రీడీ స్కానింగ్

అందుకే షిర్డీలోని సాయిబాబా విగ్రహానికి సంబంధించిన డేటాను త్రీడీ స్కానింగ్ ద్వారా భద్రపరచాలని అధికారులు నిర్ణయించుకున్నారు. ఈ త్రీడీ డేటాను ఉపయోగించి మళ్లీ అసలైన విగ్రహం లాంటిదాన్ని తయారు చేయవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో ముంబయిలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ వాస్తు మ్యూజియం నిపుణులు డిసెంబరు 20న సాయిబాబా పాలరాతి విగ్రహాన్ని త్రీడీ స్కానింగ్ చేయనున్నారు.

కాసేపు ఆలయం మూసివేత

సాయిబాబా విగ్రహం త్రీడీ స్కానింగ్ చేసే సమయం- డిసెంబరు 20న మధ్యాహ్నం 1.45 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు ఆలయాన్ని మూసివేయనున్నట్లు సాయి సంస్థాన్ తెలిపింది. ఆ సమయంలో సాయి దర్శనం కోసం భక్తులను అనుమతించమని పేర్కొంది. సాయిబాబా వాడిన రాయి, చెక్క చెప్పులు, సట్కా తదితర వస్తువులను భద్రపరిచేందుకు అవసరమైన పూత, ప్రత్యేక రసాయనాలు వేసే ప్రక్రియ ప్రస్తుతం నిపుణుల పర్యవేక్షణలో జరుగుతోందని వెల్లడించింది.షిర్డీ సాయి దేవాలయంలో ఉన్న విగ్రహాన్ని 70 ఏళ్ల క్రితం మా తాతయ్య బాలాజీ తాలిం తయారు చేయించారు. ఆ సాయి విగ్రహం తాలుక అసలైన ప్రతిరూపం మా వద్ద ఉంది. షిర్డీ సాయి విగ్రహానికి త్రీడీ స్కానింగ్ చేయిస్తుండడం మంచి నిర్ణయం." అని శిల్పి రాజీవ్ తలీమ్ అన్నారు.

బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం

- రాగల 48 గంటల్లో విస్తారంగా వర్షాలు

టి మీడియా, డిసెంబర్ 19 , విజయవాడ: పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో రానున్న 48 గంటల్లో కోస్తాంధ్ర అంతటా విస్తారంగా వర్షాలు కురుస్తాయని రాయలసీమలోనూ వానలు పడే సూచనలు ఉన్నాయని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. సముద్రంలో పరిస్థితి దృష్ట్యా రాష్ట్రంలోని తీర ప్రాంత పోర్టుల్లో 3వ నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని స్పష్టం చేశారు. తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా మారే అవకాశాలు తక్కువగా కనిపిస్తున్నాయని విశాఖ వాతావరణ కేంద్రం ఇన్‌ఛార్జ్ డైరెక్టర్ కేవైఎస్ శ్రీనివాస్ అంటున్నారు. ఈ జిల్లాల్లో వర్షాలు: రానున్న 12 గంటల్లో వాయువ్య దిశగా ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తా తీరం వైపు వెళ్లే అవకాశం ఉంది. తదుపరి 24 గంటల్లో ఉత్తరం దిశగా ఏపీ తీరం వైపు పయనించే అవకాశం ఉంది. ఇవాళ శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి, విశాఖపట్నం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు తిరుపతి జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వివరించారు. శుక్రవారం శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. పార్వతీపురం మన్యం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, బాపట్ల, నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. కుదిపేస్తున్న వరుస అల్పపీడనాలు: బంగాళాఖాతాన్ని వరుస అల్ప పీడనాలు కుదిపేస్తున్నాయి. సాధారణంగా రుతుపవనాలు బలంగా ఉన్నప్పుడు సముద్రంలో అల్ప పీడనాలు ఏర్పడతాయి. ఈ ఏడాది నైరుతి ఈశాన్య రెండు రుతుపవనాలు బలంగా ఉన్నాయని నిపుణులు చెప్తున్నారు. అందుకే ఎక్కువ అల్పపీడనాలు ఏర్పడ్డాయని వాతావరణ నిపుణులు తెలిపారు. అల్పపీడనం ఏర్పడిన తరువాత సముద్ర, భూ ఉష్ణోగ్రతలు అనుకూలిస్తే వాయుగుండంగా అటుపై తుపానుగా మారుతున్నాయి.

రాజ్యసభ ఛైర్మన్‌పై అభిశంసన నోటీసు తిరస్కరణ

-వ్యవ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని నోటీసు

టి మీడియా, డిసెంబర్ 19 , ఢిల్లీ బ్యూరో: రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ అభిశంసనకు ప్రతిపక్షాలు ఇచ్చిన నోటీసును సభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ తిరస్కరించారు. ధన్‌ఖడ్‌ను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని నిరాధార ఆరోపణలతో, ప్రచరం కోసమే నోటీసు ఇచ్చినట్లు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ తన నిర్ణయాన్ని రాజ్యసభ సెక్రటరీ జనరల్‌కు, సభకు తెలియజేశారు.ఈ నోటీసులకు వాస్తవ ప్రాతిపదికన లేదని, చట్టబద్ధమైన ఆందోళన కంటే ప్రచారం పొందడమే లక్ష్యంగా ఉందని డిప్యూటీ ఛైర్మన్ పేర్కొన్నారు. అతిపెద్ద ప్రజాస్వామ్యంలో అత్యున్నత రాజ్యాంగ హోదా అయిన ఉపరాష్ట్రపతిని అప్రతిష్టపాలు చేసే చర్యలుగా అభివర్ణించారు. తనపై నోటీసులు రావడం వల్ల అభిశంసన తీర్మానంపై నిర్ణయం తీసుకోకుండా ధన్‌ఖడ్ తప్పుకున్నారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ ఛైర్మన్ నిర్ణయం తీసుకున్నారు.

పక్షపాతంగా వ్యవహరించారనే అవిశ్వాస తీర్మానం

డిసెంబర్ 10న వివిధ అంశాలపై అధికార, ప్రతిపక్ష సభ్యుల ఆందోళనలతో పార్లమెంటు ఉభయసభలు వాయిదాపడ్డాయి. ఆ తర్వాత విపక్ష పార్టీల ఎంపీలు రాజ్యసభ ఛైర్‌పర్సన్ జగదీప్ ధన్‌ఖడ్‌పై అవిశ్వాస తీర్మానానికి నోటీసు అందజేశాయి. సభలో ఆయన ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. మొత్తం 60 మంది ఎంపీలు అవిశ్వాస తీర్మానం నోటీసుపై సంతకాలు చేశారు. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకే, ఆర్?జేడీ, సీపీఐ, సీపీఎమ్?, జేఎమ్?ఎమ్?కు చెందిన దాదాపు 60 మంది ఎంపీలు అవిశ్వాస తీర్మానం నోటీసుపై సంతకాలు చేశారు. అయితే, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్?పర్సన్ సోనియా గాంధీ, ఇతర పార్టీల ఫ్లోర్? లీడర్లు తీర్మానంపై సంతకాలు చేయలేదు. రాజ్యాంగ పదవుల్లో ఉన్న కాంగ్రెస్ అగ్రనేతలు తీర్మానంపై సంతకం చేయలేదని ఆ పార్టీ వెల్లడించిందిభారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(బీ) ప్రకారం కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్ (రాజ్యసభ) తీర్మానం ద్వారా ఉపరాష్ట్రపతిని ఆయన / ఆమెను పదవి నుంచి తొలగించవచ్చు. ఆ తీర్మానాన్ని ఆ సమయంలో సభలో ఉన్న సభ్యుల్లో మెజారిటీ ఆమోదించాలి. అయితే ఆ తీర్మానాన్ని ప్రతిపాదించడానికి కనీసం 50 మంది సభ్యులు ఉండాలి. 14 రోజుల ముందస్తు నోటీసును ఇవ్వాలి.

రైతులను మోసం చేస్తున్న పాలకులు

- పాలన మీద పట్టు లేదని బీఆర్ఎస్ఎద్దేవా

టీ మీడియా, డిసెంబర్ 19, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వగృహంలో నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు రైతు రుణమాఫీపై మీడియా సమావేశం నిర్వహించారు.మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మారెడ్డి, మాజీ ఎం.పి.పి కృష్ణా నాయక్ మాట్లాడుతూ

రైతు రుణమాఫీ గురించి రేవంత్ రెడ్డి ఏ నియోజకవర్గానికి వెళ్ళిన రైతు రుణమాఫీ విషయంలో ఎవరైనా రైతులు రుణం తీసుకొని వారు ఉంటే కచ్చితంగా మేము రైతు రుణమాఫీ మొదటి ప్రాధాన్యతగా మాఫీ చేస్తామని రైతులను నమ్మించి పెద్ద ఎత్తున ఓట్లు వేయించుకోవడం జరిగింది. అదే విధంగా పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కూడా ఈ నియోజకవర్గానికి వెళితే అక్కడ ఉన్న దేవుళ్ళ మీద ఓట్లు వేసి కచ్చితంగా రుణమాఫీ చేస్తామని రైతులను ప్రభుత్వం వచ్చి కొన్ని రోజులే అయింది అని ప్రజలను నమ్మించి కోట్లు వేయించుకున్నారు. తర్వాత రుణమాఫీ గురించి మర్చిపోయి వాళ్లు రుణమాఫీ చేయడానికి వాళ్లు ఎంచుకున్న ప్రక్రియనే తప్పు వనపర్తి నియోజకవర్గంలో రైతుబంధు తీసుకున్నా రైతులు దాదాపు 90 వేల మంది ఉన్నారు. 90000 మంది రైతులకు రైతుబంధు మొత్తం కేసీఆర్ ప్రభుత్వంలో అన్ని సీజన్లో కలిపి 907 కోట్ల రూపాయలు రైతుబంధు రూపంలో చెల్లించడం జరిగింది. దాదాపు 93 వేల మంది రైతులకు రైతుబంధు వస్తుంటే దాంట్లో కనీసం 80శాతం మంది అయినా బ్యాంకులో కెళ్ళి రుణాలు తీసుకుంటారు అంటే దాదాపు 72,000 మంది రైతులు బ్యాంకుల నుండి రుణాలు తీసుకుంటారు అర్హులను ఏ విధంగా ఎంపిక చేసి దానిలో భాగంగా చేసింద్రు ఆ విధానమే తప్పు ఆ రైతుబంధు తీసుకున్న ప్రతి రైతు రుణం తీసుకుంటారు. కొంత మంది అనివార్య కారణాలవల్ల 20 శాతం మంది రుణాలు తీసుకోకపోయినా దాదాపు 70000 మంది రైతులు రుణాలు తీసుకున్నా రైతులు ఉంటారు నియోజకవర్గంలో మొత్తం రుణమాఫీ కింద అర్హులను ప్రభుత్వం సెలెక్ట్ చేసింది 43, 601 మందిని సెలెక్ట్ చేశారు మిగతా సగం మంది ఏమైపోయింద్రు ఎక్కడ ఉన్నారని ఏ ముఖ్యమంత్రి మంత్రి చెప్పడని అదేవిధంగా లక్షలోపు ఉన్నవాళ్లు వ్యవసాయ శాఖ ఇచ్చిన సమాచారం మేరకు అర్హులైన రైతులు 30,136మంది రైతులు ఉన్నట్లుగా గుర్తించారు ఇప్పటివరకు రుణమాఫీ వచ్చిన రైతులు 20307 మందికి రుణమాఫీ జరిగింది. ఇంకా 9829 మంది ఇంకా మిగిలి ఉన్నారు వనపర్తి నియోజకవర్గంలో మొత్తం 43601 మంది ఉంటే 28 406 మందికి రుణమాఫీ అయింది ఇంకా 15 వేల195 మందికి రుణమాఫీ కాలేదు పాలకులు మాయ మాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్నారని పాలకులకు పాలన మీద పట్టు లేదని ఎద్దేవా చేశారు.

హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి

టీ మీడియా ,డిసెంబర్ 19, మక్తల్:అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ ని అవమానపరిచిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ అంబేద్కర్ చిత్రపటాలను ప్రదర్శించడం జరిగిందిఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ దేశ అత్యున్నతమైనా,గౌరవప్రదమైన పార్లమెంటులో తనకున్న మనువాదపు అజ్ఞానపు భావజాలంతో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి,దేవుడికి మధ్య పోలిక చూపిస్తూ అవమానపరిచిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని,వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని దాంతో పాటు నైతిక బాధ్యత వహిస్తూ తన మంత్రి పదవికి రాజీనామా చేయాలన్నారు. దేవుడిని నమ్మడం అనేది వారి వారి ఇష్టానికి పరిమితమైన అంశమని, అయితే ఈ దేశంలో అగ్రకుల మనువాదుల నరకం నుండి దళిత బహుజనుల జీవితాలకు విముక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే కలిగిందని దేవుడి వల్ల కాదు అనే వాస్తవిక సత్యాన్ని స్పష్టం చేశారు. దేవుడిని పూజించడం, నమ్ముకోవడం వారి వారి వ్యక్తిగత ఇష్టానికి, అభిప్రాయానికి సంబంధించిన విషయం అని,దానిని మనమందరం గౌరవించాల్సిన అంశమే అయినప్పటికీ...చివరకు అయోధ్య రాముడి మందిర నిర్మాణం సైతం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే సాధ్యమైందని ఈ బీజేపీ మనువాద నాయకులు గుర్తుంచుకోవాలని స్పష్టం చేయడం జరిగింది.ఈ క్రమంలో కేంద్ర హోం మంత్రి స్థాయిలో ఉండి పార్లమెంటులో భారతరత్న అంబేద్కర్ పట్ల ఇలాంటి చవకబారు వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు.ఈ దేశంలో వేలాది సంవత్సరాలుగా వెళు ళనుకున్న మనువాద అగ్రకుల వ్యవస్థలో అట్టడుగు జాతులు అనుభవిస్తున్న అణిచివేతను, అరాచకత్వాన్ని మళ్లీ పునరుద్దారించాలను కోవడంలో భాగంగానే హోంమంత్రి అమీషా ఇలాంటి వ్యాఖ్యలు చేశాడని అతడి దురుద్దేశాన్ని ఎండగట్టడం జరిగింది.అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో ఇప్పటికీ దేశంలోని ప్రజల మధ్య ప్రజల మధ్య ఉన్న అంతరాలను,తారతమ్యాలను రూపుమాపి సమానత్వాన్ని సాధించాలనుకొని ప్రభుత్వాలను ప్రశ్నించే ప్రజా,ప్రజాసంఘాల నాయకులపై అక్రమంగా దేశద్రోహం కేసులు పెడుతున్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా నే అసలైన నయా దేశద్రోహి అవుతాడని...ఎందుకంటే దళిత పీడిత జనుల,కార్మికుల,మహిళల హక్కులు సంరక్షించబడాలని వారందరూ సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా సమానత్వంగా ఎదగాలని భావించి వారి హక్కులను రాజ్యాంగంలో పొందుపరిచిన గొప్ప మహనీయుడు అయినా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవమానించడం దేశ ప్రజలను అవమానించడమవుతుందనీ ఈ విధానమే నిజమైనా దేశద్రోహానికి పాల్పడినట్టు అవుతుందని కాబట్టి కేంద్ర హోం మంత్రి అమిత్ షా పై దేశద్రోహం కింద కూడా కేసును నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోలి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్ ఉపాధ్యక్షులు వెంకటేష్, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్,బేడ బుడగ జంగాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళ్యాణం రాజు, కాంగ్రెస్ పార్టీ మక్తల్ మండల యూత్ ఉపాధ్యక్షులు బ్యాగరి సురేష్, యువ నాయకులు పొర్ల నర్సింలు, మానవ హక్కుల కార్యకర్త మద్దిలేటి, యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి నాగేష్,పుడమి ఫౌండేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రవికుమార్ ప్రధాన కార్యదర్శి అక్షయ్ కుమార్,జుట్ల రామచందర్, పళ్ళ రాజేష్, అంబేద్కర్ యువజన సంఘం క్రియాశీలక సభ్యులు శ్రీహరి,తేజ వర్ధన్ రమేష్,మధుసూదన్,మహేష్, ప్రవీణ్,రాజేష్ జుట్ల రామచందర్,తరుణ్,తిమ్మరాజు,వరమూర్తి, మణికంఠ,శివ,రాగూర్ తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

మంత్రికి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే

టీ మీడియా ,డిసెంబర్ 19 ,మక్తల్:మక్తల్ నియోజకవర్గంలో బీటీ రోడ్ల నిర్మాణం కొరకు పంచాయతీరాజ్ శాఖ మంత్రికి వినతి పత్రం అందజేసిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటిశ్రీహరి. మక్తల్,మగనూర్, నర్వ,కృష్ణ,ఉట్కూర్, అమరచింత ఆత్మకూర్ మండలాల్లో, నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలకు రోడ్డు వ్యవస్థ లేక గ్రామ ప్రజలు త్రీవంగా ఇబ్బంది పడుతున్నారు. గత ప్రభుత్వం దశాబ్ద కాలం పాటు గ్రామీణ రోడ్ల వ్యవస్థను పట్టించుకోకుండా గ్రామాలను నిర్వీర్యం చేయడం జరిగింది. ఇప్పటికీ రోడ్డు వ్యవస్థ లేక గ్రామంలోని ప్రజలు ఎన్నో ఇబ్బందులు గురవుతున్నారు. రోడ్లు లేని గ్రామాలకు రోడ్లను వేయించాలని ఆలోచనతో మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పంచాయతీ రాజ్ శాఖ మాత్యులు గౌరవ శ్రీమతి సీతక్క ని కలుసుకొని కొత్త బిటి రోడ్ల నిర్మాణం కొరకు దాదాపుగా47 కోట్లతో నిధులు కేటాయించాలని బుధవారము అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పంచాయతీరాజ్ శాఖ మాత్యులు శ్రీమతి సీతక్క ని కోరడం జరిగింది,వెంటనే స్పందించిన మంత్రి నిధులు మంజూరు చేస్తానని భరోసా ఇచ్చారు.

ప్రాజెక్టులను ముందస్తుగా నీటితో నింపండి

- **విప్ ఆది శ్రీనివాస్..**

టి మీడియా, డిసెంబర్ 19 , వేములవాడ:వేములవాడ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాజెక్టులకు సాగునీరు అందించాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కోరారు.గురువారం అసెంబ్లీలో మాట్లాడుతూ శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని ప్రాజెక్టులకు ఈ నెల ఆఖరి వరకు సాగునీరు అందించాలని, తద్వారా నియోజకవర్గంలోని మల్కాపేట, పాజుల్ నగర్, చందుర్తి ప్రాజెక్టు, జోగపూర్ చెరువు లను నీటితో నింపాలిసిందిగా పేర్కొన్నారు. ప్యాకేజ్ నైన్ లోని మల్కపేట రిజర్వాయర్ ఇదివరకే 1 టిఎంసి నీరు ఉందని మరో వన్ టిఎంసి నీటిని నింపే ప్రక్రియ చేపట్టాలని వెల్లడించారు. వేములవాడ నియోజకవర్గంలోని రైతాంగానికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. అలాగే ఇప్పటికే కలికోట సూరమ్మ రిజర్వాయర్ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, కుడి ఎడమ కాలువల పనులు ప్రారంభం కావాల్సి ఉందని ఇటీవల జిల్లా కలెక్టర్ భూ సేకరణకు పబ్లిక్ నోటిఫికేషన్ ఇచ్చారని చెప్పారు. కుడి ఎడమ కాలువల నష్టపరిహారం చెల్లించి, బొమ్మెన ప్రాజెక్ట్ కు నిధులను విడుదల చేయాల్సిందిగా మంత్రిని కోరారు. దీనికి మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించి త్వరలోనే మల్కపెట రిజర్వాయర్ నీటితో నింపి, నష్టపరిహారం, నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చినట్లుగా ఆది శ్రీనివాస్ తెలిపారు.

చేయని పనులను అంటగట్టడం దుర్మార్గ చర్య

- ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి
- అమిత్ షా దిష్టి బొమ్మ దగ్ధం
- వెంటనే భర్తరఫ్ చేయాలనీ డిమాండ్

టీ మీడియా, డిసెంబర్ 19, వనపర్తి బ్యూరో : బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ చేయని పనుల ను కాంగ్రెస్ కు అంటగట్టడం దుర్మార్గ చర్య అని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి మండిపడ్డారు.ఏ ఐ సి సి,టి పి సి సి పిలుపు మేరకు గురువారం సాయంత్రం వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ నిరసన కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తొలి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశ రాజ్యాంగం ను రచించారాని గుర్తు చేశారు.అంబేద్కర్ రాజ్యాంగం రచించిన 75 ఏండ్లు గడుస్తుందన్నారు. అంబేద్కర్ ను ఒక్క కులానికి అపాదిస్తూ,.బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ అవమానిస్తూ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు ఖండిస్తూన్నామన్నారు. కేంద్ర మంత్రి పదవి నుంచి అమ్మిచాను వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్,జిల్లా ఫిషరీస్ అస్సోసియేషన్ జిల్లా అధ్యక్షులు యాదయ్య,మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు సమ్మద్,పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండీ బాబా,వనపర్తి మండల అధ్యక్షులు నారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగి వేణు,అక్తర్ భాయ్,దళిత నాయకులు కోళ్ల వెంకటేష్,శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాముల యాదవ్ ఎక్స్ ఎంపిటిసి ఎల్ల స్వామి మండల ఉపాధ్యక్షులు విష్ణు, అశోక్ రెడ్డి, శ్రీ రంగపూర్ గ్రామ అధ్యక్షులు గోవిందు సింగల్ విండో డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగాధర్ యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ సాగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బహుజన రమేష్ రామరాజు నగరాల చందు ఇమ్రాన్ ఆంజనేయులు నటరాజ్ చాందు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా జి. చిన్నా రెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 19, వనపర్తి బ్యూరో : డిసెంబర్ 17 నుండి 19 వరకు నిర్వహించిన ముఖ్యమంత్రి కప్ క్రీడల ముగింపు కార్యక్రమం గురువారం స్థానిక బాలుర జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించగా జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడలకు అంతే ప్రాధాన్యత ఇవ్వాలని అప్పుడే జీవితంలో రాణిస్తారని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్వయంగా ఫుట్ బాల్ క్రీడాకారుడని, వనపర్తి లోనే విద్యాభ్యాసాలు పూర్తి చేసి ఇక్కడే ఇదే మైదానంలో ఆటలు ఆడుకున్నారని గుర్తు చేశారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉంటూ హైదారాబాద్ లోని హెచ్.ఆర్.డి. క్యాంపస్ లో క్యాంప్ కార్యాలయం ఏర్పాటు చేసుకొని పక్కనే ఫుట్బాల్ మిదానం ఏర్పాటు చేయించి ప్రతి రోజూ గంట సేపు ఫుట్బాల్ ఆడుతారని దీనిని బట్టి ముఖ్యమంత్రి క్రీడలకు ఎంతటి ప్రాధాన్యత ఇస్తారో అర్థమవు తుందన్నారు. రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి సైతం వనపర్తి జిల్లా వాసి అని చెప్పారు. వనపర్తి జిల్లాలో అనేక విద్యాలయాలు ఉన్నాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఉద్బోధించారు. ఇప్పుడు క్రీడలు నిర్వహిస్తున్న క్రీడా ప్రాంగణం ఒకప్పుడు చవుడు భూమిగా ఉండేదని క్రీడా మైదానం తీర్చిదిద్దడంలో తనవంతు పాత్ర సైతం ఉందని తెలిపారు. జిల్లాలో విద్యా వికాసానికి తనవంతు సహకారం అందిస్తానని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కప్ కు నెల రోజుల నుంచి సన్నాహకాలు చేసి గ్రామ, మండల, జిల్లా స్థాయిలో నేడు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. మొత్తం 36 క్రీడా విభాగాల్లో క్రీడలు నిర్వహించగా 3600 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు తెలిపారు. ఇక్కడ జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు డిసెంబర్ 27 నుండి రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు.రాష్ట్ర స్థాయిలో పాల్గొనేటప్పుడు ఒక వ్యక్తిగా కాకుండా తాను వనపర్తి జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న విషయం మరచిపోవద్దని గుర్తు చేశారు. రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ కనబరచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని చాటాలన్నారు. ఓడిన వారు కృంగిపోకుండ మరింత పట్టుదలగా ఆడి గెలుపొందాలని ఉద్బోధించారు.

అనంతరం క్రీడల్లో మొదటి, రెండవ, తృతీయ స్థానంలో గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్, కప్ లు బహుకరించారు. జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, జి.పి. కిరణ్, డి.పి ఆర్. ఒ సీతారాం, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

పడవ ప్రమాదం అత్యంత భయంకరమైనది

- **మా జీవితంలో ఎప్పుడూ ఇలా చూడలేదు**
- **భయానక ఘటన :బోటు డ్రైవర్లు-**

టి మీడియా, డిసెంబర్ 19 ,ముంబయి :సముద్ర తీరంలో జరిగిన లాంటి భయానక పడవ ప్రమాదాన్ని తమ జీవితంలో చూడలేదని ఘటనాస్థలికి సహాయక చర్యల కోసం తొలుత చేరుకున్న బోటు డ్రైవర్లు తెలిపారు. తాము ఘటనాస్థలికి చేరుకున్నప్పటికి అక్కడ పరిస్థితి ఘోరంగా, అస్తవ్యస్తంగా ఉందని ముంబయి పోర్ట్ ట్రస్ట్ పైలట్ బోట్ డ్రైవర్ ఆరిఫ్ బమనే చెప్పారు. కొందరు బాధితులు సాయం కోసం అరుస్తున్నారని, మరికొందరు ఏడుస్తున్నారని వెల్లడించారు.

'20-25 మందిని రక్షించాం'

"మహిళలు, పిల్లలను రక్షించేందుకు మేం ప్రాధాన్యం ఇచ్చాం. మేం ప్రమాదం జరిగిన ప్రదేశానికి చేరుకున్నప్పటికే ఒక ఫిషింగ్ ట్రాలర్, మరో పర్యటక పడవ అప్పటికే ఘటనాస్థలికి చేరుకున్నాయి. నా బృందంతో కలిసి బుధవారం సాయంత్రం జవహర్ దీప్ నుంచి ముంబయి వెళ్తుండగా ఫెర్రీ ప్రమాదం గురించి కంట్రోల్ రూమ్ నుంచి సమాచారం అందింది. వీలైనంత త్వరగా ఘటనాస్థలికి వెళ్లాలని సూచించారు. నీట మునిగిన వారిని రక్షించేందుకు శాయశక్తులా కృషి చేశాం. 20-25 మంది రక్షించాం. తర్వాత వారిని నౌకాదళానికి చెందిన పడవలకు బదిలీ చేశాం" అని బమనే తెలిపారు.

విషాదకరమైన ప్రమాదం'

తన 18 ఏళ్ల బోట్ డ్రైవింగ్ అనుభవంలో చిన్న చిన్న రెస్క్యూ ఆపరేషన్లను చూశానని బమనే తెలిపారు. కానీ ఫెర్రీ పడవ ప్రమాదం మాత్రం అత్యంత భయంకరమైనదని పేర్కొన్నారు. అలాగే విషాదకరమైన ప్రమాదమని వెల్లడించారు. ఇది ఇప్పటివరకు తాను చూసిన అతిపెద్ద రెస్క్యూ ఆపరేషన్ అని పేర్కొన్నారు. ఊపిరితిత్తుల్లో నీరు చేరడం వల్ల ఓ చిన్నారి కదలకుండా ఉండిపోయిందని, ఆమె ఛాతీపై కొట్టడం వల్ల ఊపిరి తీసుకుందని చెప్పారు.

'నా జీవితంలో ఇలాంటి ప్రమాదాన్ని చూడలేదు'

ఎలిఫెంటా ద్వీపం నుంచి బుధవారం మధ్యాహ్నం 3.35 గంటలకు తన పడవ బయలుదేరిందని, అప్పుడే ఫెర్రీ పడవ ప్రమాదం గురించి తెలిసిందని చిన్న పర్యటక పడవ డ్రైవర్ ఇక్బాల్ గోతేకర్ పేర్కొన్నారు. ఆ తర్వాత 25-30 నిమిషాల తర్వాత ఘటనాస్థలికి చేరుకున్నానని తెలిపారు. బోల్తా పడిన పడవలో ఉన్న వ్యక్తులు సాయం కోసం చేతులు ఊపుతున్నారని చెప్పారు. తన పడవలో 16 మందిని రక్షించి, వారిని సురక్షితంగా గేట్ వే ఆఫ్ ఇండియా వద్ద దింపానని వెల్లడించారు. తన కెరీర్ లో ఇలాంటి సంఘటనను ఎప్పుడూ చూడలేదని చెప్పారు.

ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన మోదీ

ముంబయి తీరంలో జరిగిన పడవ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం తెలియజేశారు. అలాగే మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడినవారికి రూ.50వేలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. "ముంబయిలో పడవ ప్రమాదం జరగడం బాధాకరం. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. బాధితులకు అధికారులు అండగా ఉంటారు" అని పీఎంఓ కార్యాలయం ఎక్స్ పోస్టులో పేర్కొంది.

అసలేం జరిగిందంటే

గేట్ వే ఆఫ్ ఇండియా నుంచి ఎలిఫెంటా గుహలకు నీల్‌కమల్ అనే ఫెర్రీ దాదాపు 100 మందికి పైగా పర్యటకులతో బుధవారం బయలుదేరింది. ఈ క్రమంలో చక్కర్లు కొడుతూ వేగంగా వచ్చిన నేవీకి చెందిన ఓ స్పీడ్ బోటు దాన్ని బలంగా ఢీకొట్టింది. దాంతో ఫెర్రీ సముద్రంలో మునిగిపోయింది. ఈ ఘటనలో 13 మంది మృతి చెందారు. మరో 99 మందిని రక్షించారు అధికారులు. అయితే ఫెర్రీ బోటు ప్రమాదంపై విచారణ జరుపుతామని మహారాష్ట్ర మంత్రి ఉదయ్ సావంత్ తెలిపారు. తదనుగుణంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

తిరుమల విజన్-2047 రూపకల్పన

-ఏజెన్సీల నుంచి ప్రతిపాదనలు ఆహ్వానం

టీ మీడియా ,డిసెంబర్ 19, తిరుమల : టీటీడీబోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. స్వర్ణాంధ్రా విజన్-2047కు అనుగుణంగా తిరుమలలో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి, పర్యావరణ నిర్వహణ, వారసత్వ పరిరక్షణపై దృష్టి సారించే ప్రణాళికతో ' తిరుమల విజన్- 2047' ను ప్రారంభించింది. ఈ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రఖ్యాత ఏజెన్సీలను ఆహ్వానిస్తూ ప్రతిపాదనల కోసం ఆర్ఎఫ్‌పీని విడుదల చేసింది.తిరుమల అభివృద్ధిలో సాంప్రదాయాన్ని, ఆధునికతతో సమతుల్యం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించిన మేరకు టీటీడీ లక్ష్యాలను నిర్దేశించుకుంది. తిరుమల విజన్ 2047 లక్ష్యాలను చేరుకునేందుకు, పట్టణ ప్రణాళిక, ఆర్కిటెక్చర్, ఇంజినీరింగ్, వారసత్వ పరిరక్షణ, పర్యావరణ నిర్వహణపై ప్రత్యేక నైపుణ్యం కలిగిన ఏజెన్సీల నుంచి ప్రతిపాదనలను టీటీడీ ఆహ్వానిస్తోందని ఒక ప్రకటనలో వెల్లడించారు. తిరుమల అభివృద్ధిపై దీర్ఘకాలిక ప్రణాళికలను సిద్ధం చేయడం, ప్రస్తుత, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని జోనల్ అభివృద్ధి ప్రణాళికను సవరించడం, తిరుమల పవిత్రతను కాపాడుతూ భక్తుల సౌకర్యాలను మెరుగుపరచడానికి భవిష్య వ్యూహాలను రూపొందించడం లాంటి ప్రణాళిక రూపకల్పన కోసం కన్సల్టెంట్‌ను ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు.మూడు వారాల్లోగా ఆసక్తి గల ఏజెన్సీల నుంచి ప్రతిపాదనలను కోరుతున్నట్లు టీటీడీ వివరించారు. ఇలాంటి భారీస్థాయి పట్టణ ప్రణాళిక, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో ఏజెన్సీలకు ముందస్తు అనుభవం తప్పనిసరిగా ఉండాలని సూచించింది.

సీతారామాంజనేయులును ఎందుకు అరెస్టు చేయలేదు

- న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు

టి మీడియా, డిసెంబర్ 19 , విజయవాడ: ముంబయి నటి కేసు విచారణలో భాగంగా రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. కేసులో రెండో నిందితుడు సీతారామాంజనేయులును ఎందుకు అరెస్టు చేయలేదని ప్రభుత్వం తరపు న్యాయవాదిని జడ్జి ప్రశ్నించారు. సీతారామాంజనేయులు ఇప్పటికీ ముందస్తు బెయిల్ పిటిషన్ వేయలేదు కదా అని వ్యాఖ్యానించారు. ఐపీఎస్‌లు కాంతిరాణా, విశాల్‌గున్నీ పిటిషన్లపై హైకోర్టులో విచారణ సందర్భంగా న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు.ముంబై సినీ నటి అక్రమ అరెస్టు, వేధింపుల కేసులో ఐపీఎస్ అధికారులు కాంతిరాణా, విశాల్ గున్నీ ముందస్తు బెయిల్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ విచారణకు రాగా ఇప్పటి వరకు కేసులో %ూ%2 ఐపీఎస్ సీతారామాంజనేయులను ఎందుకు అరెస్ట్ చేయలేదని న్యాయమూర్తి అడిగారు. ముందస్తు బెయిల్ పిటిషన్ కూడా దాఖలు చేయలేదు కదా అని పీపీని ప్రశ్నించారు.ఈ కేసులో ఏ1గా విద్యాసాగర్, ఏ2గా పి. సీతారామాంజనేయులు , ఏ3గా కాంతిరాణా, ఏ4గా హనుమంతురావు (ఏసీపీ), ఏ5గా సత్యనారాయణ (సీఐ), ఏ6గా విశాల్‌గున్నీ ఉన్నారు. ఈ ఐదుగురు అధికారులను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సస్పెండ్ చేసింది.

పనితీరుపై అభిప్రాయ సేకరణ

- **విలువులతో రాజకీయాలు చేయాలి**
- **మంత్రులతో సీఎం చర్చలు**
- **సీఎం చంద్రబాబు**

టి మీడియా, డిసెంబర్ 19 , అమరావతి: మంత్రివర్గ సమావేశం ముగిశాక దిల్లీ పరిణామాలు, తాజా అంశాలపై సీఎం చంద్రబాబు మంత్రులతో చర్చలు జరిపారు. మంత్రులు, ఎమ్మెల్యేల పనితీరుపై ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయం సేకరిస్తున్నట్లు సీఎం తెలిపారు. మంత్రులుగా, ప్రభుత్వపరంగా ప్రజల్లో ఎలాంటి అభిప్రాయం ఉందో సమాచారం తెప్పించుకుంటున్నట్లు వివరించారు. 6 నెలల పనితీరుపై ముగ్గురు మాత్రమే సెల్ఫ్ అప్రైజల్ ఇచ్చారని సీఎం వెల్లడించారు. రామానాయుడు, గుమ్మడి సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్‌లు మాత్రమే సెల్ఫ్ అప్రైజల్ అందజేశారన్నారు. మంత్రులు ఫీల్డ్ విజిట్స్ పెంచాలని సూచించారు. సోషల్ మీడియాను కొందరు మంత్రులు సద్వినియోగం చేసుక

దమ్ముంటే.. చర్చ పెట్టండి

,-సమాధానం చెప్పడానికి సిద్ధం..

-సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్!

టి మీడియా, డిసెంబర్ 19 , హైదరాబాద్ బ్యూరో:ఫార్ములా %జు% కార్ రేసుకు సంబంధించి కేటీఆర్‌పై కేసు నమోదు కావడం%ూ% తెలంగాణ రాజకీయాల్లో మంటలు పుట్టిస్తోంది. ఈ అంశంపై పాలక ప్రతిపక్షాలు ఎవరివాదన వారిదే అన్నట్టుగా సాగుతోంది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు క్లారిటీ ఇచ్చారు. ఎలక్ట్రిక్ వాహనాలకు హబ్‌గా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంతోనే హైదరాబాద్‌లో ఫార్ములా-ఈ కార్ రేస్ నిర్వహించామని కేటీఆర్ వెల్లడించారు. ఫార్ములా-ఈ కారు రేస్ వ్యవహారంలో ఏసీబీ తనపై తప్పుడు కేసు నమోదు చేసినట్లు ఆరోపించారు. 2001లోనే హైదరాబాద్‌లో ఫార్ములా-1 రేస్ పెట్టాలని అప్పటి చంద్రబాబు ప్రభుత్వం ప్రయత్నించిందని కేటీఆర్ తెలిపారు. కానీ మారిన రాజకీయ పరిణామాలతో బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో ఫార్ములా-ఈ కార్ రేస్ నిర్వహించామని అన్నారు. ఈ అంశంపై చర్చించేందుకు శాసనసభలో అనుమతించాలని స్పీకర్‌ను కోరామన్నారు. ఫార్ములా-ఈ కార్ అంశంపై చర్చించే సత్తా ప్రభుత్వానికి లేదని ఎద్దేవా చేశారు. అక్రమాలు నిరూపించకుండా లీకులిస్తూ ఆరోపణలు చేస్తూ తప్పుడు కేసు పెడుతున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు.

హైదరాబాద్‌లో ఈ కార్ రేసింగ్ నిర్వహించడంపై సచిన్, ఆనంద్ మహీంద్రా వంటి ప్రముఖులతో పాటు బీజేపీ కేంద్ర మంత్రులు ప్రశంసించారని కేటీఆర్ గుర్తు చేశారు. కారు రేస్ నిర్వాహకులకు హెచ్ఎండీఏ రూ.55 కోట్లు చెల్లించిందని వెల్లడించిన కేటీఆర్, ఇది వాస్తవమని నిర్వాహకులు అంగీకరిస్తున్నారని, ఇందులో అవినీతి జరిగింది ఎక్కడో వివరణ ఇవ్వాలన్నారు. రేసింగ్ రద్దయినందున లైసెన్స్ ఫీజు రూ.74లక్షలు వాపస్ తీసుకోవాలని ఎంఫ్ఎంఎస్ఏ వాళ్లు లేఖ రాసినా ప్రభుత్వం స్పందించడం లేదని కేటీఆర తెలిపారు. ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొంటామని కేటీఆర్ తెలిపారు. రాజకీయ కేసు.. రాజకీయంగానే కొట్లాడుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. మరోవైపు, మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా %ఉ==% టెండర్‌పై ప్రభుత్వం సిట్ విచారణకు ఆదేశించడంపై కేటీఆర్ స్పందించారు. దమ్ముంటే.. సీఎం రేవంత్ రెడ్డి %ఉ==% టెండర్ రద్దు చేయాలని కేటీఆర్ సవాల్ విసిరారు.

ఇదిలావుంటే, గత బీఆర్ఎస్ హయంలో హైదరాబాద్ వేదికగా నిర్వహించిన ఫార్ములా %జు% కార్ రేసింగ్‌లో.. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేశారంటూ.. ఎఫ్ఐఆర్ నమోదు చేసింది అవినీతి నిరోధక శాఖ. ఈ వ్యవహారంలో కేటీర్‌ను %ూ%-1 ముద్దాయిగా నిర్ధారిస్తూ.. ఎఫ్ఐఆర్ సిద్ధం చేసింది. కేటీఆర్‌పై 13(1)%ూ%, 13(2) పీసీ యాక్ట్, 409,120%దీ% వంటి నాన్‌బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు పెట్టింది. %=దీ×% మార్గదర్శకాలకు విరుద్ధంగా %ఖీజుఉ% సంస్థకు నిధులు బదలాయించినట్టు ఆరోపించిన ఏసీబీ.. భారతీయ కరెన్సీలో విదేశీ సంస్థకు నిధులు మళ్లించడాన్ని నేరంగా పరిగణించింది. కేబినెట్ అనుమతి లేకుండా, ఫైనాన్స్ సెక్రెటరీ క్లియరెన్స్ లేకుండా%ూ% సొంత నిర్ణయంతో %ఎవీణూ% బోర్డు నుంచి నిధులు మళ్లించారని కేటీఆర్‌పై అభియోగం మోపింది ఏసీబీ. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగానే.. ఈ చెల్లింపులు జరిగినట్టు ఎఫ్ఐఆర్‌లో స్పష్టం చేసింది ఏసీబీ. ఇక %జు% కార్ రేసింగ్ అంశంలో.. అప్పటి మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శ అర్వింద్ కుమార్, మరో %ఎవీణూ% అధికారిపై ఏసీబీ కేసు నమోదు చేసింది.

ఇది స్కాముల పాలన..

-కూటమి ప్రభుత్వంపై వైఎస్ జగన్

టి మీడియా, డిసెంబర్ 19 ,అమరావతి : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిననాటి నుంచి స్కాములపాలన కొనసాగుతుందని వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై పోరాటం చేయవలిసిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. తాడేపల్లి నివాసంలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఉమ్మడి అనంతపురం జిల్లా వైసీపీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.రాష్ట్రంలో ఇసుక, మద్యం మాఫియాలు నడుస్తున్నాయని. ప్రతీ ఎమ్మెల్యే నుంచి ముఖ్యమంత్రి వరకు మాఫియా ద్వారా వస్తున్న డబ్బులను పంచుకుంటున్నారని విమర్శించారు. ఏపీలో రెడ్‌బుక్ (%=వఎశీశీఎ%) రాజ్యాంగం నడుస్తోందని వెల్లడించారు. ఆరు నెలలు గడవకముందే చంద్రబాబు మోసాలు, అబద్దాలు అందరికీ స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు.ప్రజలపై కరెంటు ఛార్జీల రూపంలో వసూలు చేస్తున్నాడని వివరించారు. రైతులకు ఇచ్చిన హామీలన్నింటీని గాలికి వదిలేశారని జగన్ వెల్లడించారు. రైతు భరోసా, పంటల బీమా వ్యవస్థను నిర్వీర్యం చేశారని విమర్శించారు. పంటలకు గిట్టుబాటు దొరకక రైతులు నష్టాలపాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈనెల 27న కరెంటు ఛార్జీల మీద పార్టీ చేపడుతున్న నిరసనలను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టాలు, నష్టాలు ఉంటాయని, కేసులు కూడా పెడతారని అధైర్యపడవద్దని సూచించారు. చంద్రబాబు విజన్ 2047 పేరిట మరో డ్రామాకు తెర తీశారని ఆరోపించారు. సీఎం చేస్తున్నది విజన్ కాదని దగా అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కొత్త పెన్షన్లు ఇవ్వకపోగా లక్షలాది పెన్షన్లు తొలగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు శంకర్‌నారాయణ, ఉషశ్రీచరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మారిన జలగలంచ బిడ్జి ..

-ప్రమాదాలు జరిగినా.. స్పందించరా..!

- మినీ మేడారం జాతరకు రాకపోకలకు ఇబ్బందికరం

టీ మీడియా, డిసెంబర్ 18 ,తాడ్వాయి: ములుగు జిల్లా తాడ్వాయి మండలం, తాడ్వాయి %-% పస్రా, మధ్య జలగలంచ బ్రిడ్జి క్షీణ దశకు వచ్చి, బ్రిడ్జిపై 163 జాతీయ రహదారి మరమ్మతులకు నోచుకోవడం వలన రహదారి ప్రమాదంగా మారింది. నడి రోడ్డుపై గుంట ఉండడంతో పాటు పక్కనే కల్వర్టు ఉంది. దాంతో వాహనదారులు గుంతపక్క నుంచి వెళ్తుండగా కొన్నిసార్లు కల్వర్టు ఢీకొన్న లారీలు, బొలోరో, డీసీఎంలు ఆటోలు కూడా ఎన్నో వాహనాలు జలగలంచలో వాగు లో పడిపోయాయి. ఎంతోమంది ప్రాణాపాయ స్థితిలో బయటపడ్డారు. అయినా అధికారులు జలగలంచ బ్రిడ్జిని పునర్నిర్మించి గుంతను పూడ్చలేకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. రీసెంట్ గా 15 రోజుల క్రితం ఈ నెల డిసెంబర్ 4వ తారీఖున ఇదే జలగలంచ బ్రిడ్జి వద్ద ఆర్టీసీ బస్సు-లారీ ఢీ కొట్టడంతో 33 మంది తీవ్రంగా గాయాలపాలైనారు. అందులో ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ ఉద్యోగులు, ప్రయాణికులు ఎంతోమంది గాయాలపాలై ఇప్పటికీ వైద్యం కొంతమంది పొందుతున్నారు. ఇంకా కోలుకోలేదు. అక్కడ ఇరుకుగా ఉంటుంది, గుంత ఏర్పడి ప్రమాదంగా ఉంటుంది. ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా.. ఘోర ప్రమాదం జరిగే అవకాశం ఉంది. కాగా ఇది డబల్ రోడ్డు కావడంతో వాహనాలు వేగంగా వెళుతున్న సమయంలో గుంతను తప్పించబోయి కల్వర్టుపైనుంచి వాగులో పడిపోయే ప్రమాదం ఉంది. ఇలా ఎన్నో వాహనాలు కూడా వాగులో పడిపోయాయి. ట్రాఫిక్ పూర్తిగా జామ్ అవుతుంది. ట్రాఫిక్ జామ్ అయినప్పుడల్లా తాడ్వాయి పోలీసులు పస్రా ద్వారా వయా మేడారం మీదుగా తాడ్వాయికి మళ్ళించుతారు.ఇలాంటి ప్రమాదం మరోసారి చోటు చేసుకోకుండా నూతన బ్రిడ్జి నిర్మించాల్సిన అధికారులు.. కనీసం సమస్యను పంచుకోవడంలేదని ఆరోపణలు ఉన్నాయి. వచ్చే సంవత్సరం ఫిబ్రవరిలో మినీ మేడారం జాతర ఉంది. ఇంకా వాహనాల రద్దీ పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, కలెక్టర్ స్పందించి వెంటనే నూతన జలగలంచ బ్రిడ్జి నిర్మించి ప్రయాణికుల సమస్య పరిష్కరించాలని ప్రయాణికులు, ఏజెన్సీ వాసులు కోరుతున్నారు.

తుగ్లక్ నిర్ణయాలతో రాజధాని లేకుండా పోయింది

-ఏపీ మంత్రి పార్థసారథి

టి మీడియా, డిసెంబర్ 19 ,అమరావతి : వైసీపీ అధినేత వైఎస్ జగన్ పాలనపై ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర ఆరోపణలు చేశారు. గత ప్రభుత్వం తుగ్లక్ నిర్ణయాలతో ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకుండా పోయిందని విమర్శించారు. గురువారం జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆయన వెల్లడించారు.వైసీపీ అసంబద్ధ నిర్ణయాలతో జరిగిన నష్టాన్ని వివరిస్తూ విమర్శలు చేశారు. రాజధాని అమరావతిని (కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయకత్వంలో అంతర్జాతీయస్థాయిలో తెలుగు ప్రజలు గర్వపడే విధంగా పూర్తి చేసేందుకు కట్టుబడి ఉందన్నారు. దాంట్లో భాగంగానే ప్రపంచబ్యాంక్, హడ్కో, కేడబ్ల్యూఎఫ్ నిధులతో రూ. 33,137 కోట్లతో 45 ఇంజినీరింగ్ పనులు చేపట్టేందుకు ఏపీసీఆర్‌డీఏకు కేబినెట్ అనుమతి ఇచ్చిందన్నారు.గత జగన్ రెడ్డి ప్రభుత్వం, స్వచ్ఛమైన త్రాగు నీటి కోసం, కేంద్రం అందించిన జల్ జీవన్ మిషన్ ని నిర్వీర్యం చేసిందని పేర్కొన్నారు. నాడు కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష నుంచి లక్షన్నర కోట్లు ఈ పథకం కింద నిధులు కేంద్రం నుంచి తీసుకోగా జగన్ సర్కార్ కేవలం రూ. 27 వేలు కోట్లు మాత్రమే తీసుకుని వాటిలో కేవలం రూ. 4వేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టిందని వెల్లడించారు.

475 జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజనం

475 జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజనం అందించే పథకానికి ఆమోదం తెలిపినట్టు వివరించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో 1.41 లక్షల మంది ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందుతుందని తెలిపారు. క్లీన్ ఎనర్జీ కోసం ఎన్టీపీసీ ద్వారా పెట్టే పెట్టుబడుల కోసం జాయింట్ వెంచర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని తెలిపారు. రూ.1.70 లక్షల కోట్ల పెట్టుబడులతో విద్యుదుత్పత్తి యూనిట్ల స్థాపనకు నిర్ణయం తీసుకున్నట్టు మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు.

చలికాలంలో షుగర్ పేషెంట్ల జాగ్రత్తలు

టి మీడియా, డిసెంబర్ 19 , ఆరోగ్యము :రోజురోజుకూ 'చలి' ముదురుతున్నది. ఉష్ణోగ్రతలు తగ్గడం వల్ల పిల్లల నుంచి పెద్దల దాకా ఇబ్బంది పడాల్సి వస్తున్నది. ఇలాంటి సమయంలో చక్కెర (షుగర్) వ్యాధిగ్రస్తులు చాలా జాగ్రత్తగా ఉండాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. మధుమేహ బాధితులకు చలికాలంలో అనేక సవాళ్లు ఎదురవుతాయనీ, వాటిని అధిగమించకుంటే ఆరోగ్యం మరింత దిగజారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నాఉదయాన్నే చలిలో వ్యాయామం చేయడం పెద్దవాళ్లకు ఇబ్బందిగా ఉంటుంది. దాంతో శారీరక వ్యాయామం తగ్గి.. షుగర్ లెవల్స్ పెరుగుతాయి. ఇలాకాకుండా ఉండాలంటే.. ఇంట్లోనే యోగా, జుంబా డ్యాన్స్ లాంటి ఇండోర్ వ్యాయామాలు చేయడం మంచిది. తర్వాత ఎండ వచ్చాక నడకలాంటి చిన్నచిన్న వ్యాయామాలు చేయాలి. చలిగాలులకు చర్మం పొడిబారి.. దురద పుడుతుంది. అక్కడ చిన్నగా రుద్దినా పుండ్లుగా మారి.. ఇన్ఫెక్షన్ అయ్యే ప్రమాదం ఉంటుంది. కాబట్టి, చర్మాన్ని ఎప్పటికప్పుడు తేమగా ఉంచుకోవాలి. పుండ్లు పడ్డట్టుగా అనిపిస్తే.. వెంటనే చికిత్స తీసుకోవాలి. చలికాలంలో చెమట పట్టకపోవడం వల్ల మూత్రం ఎక్కువగా వస్తుంది.ముఖ్యంగా.. షుగర్ వ్యాధిగ్రస్తుల్లో ఈ సమస్య మరింత అధికంగా కనిపిస్తుంది. రాత్రిపూట మాటిమాటికీ మూత్ర విసర్జన కోసం వెళ్లాల్సి వస్తుంది. ఫలితంగా, నిద్ర కరువై.. ఒత్తిడికి గురవడం వల్ల కూడా చక్కెర స్థాయిలు పెరిగిపోతాయి. కాబట్టి, ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగా, ధ్యానం లాంటివి అలవాటు చేసుకోవాలి. ఇక దాహం వేయడం లేదని చలికాలంలో నీళ్లు తక్కువగా తాగుతుంటారు. ఫలితంగా శరీరం డీహైడ్రేషన్‌కు గురై.. రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. అందుకే ప్రతిరోజూ తగినంత నీరు తాగాల్సిందే! శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి విటమిన్ సి అధికంగా ఉండే సిట్రస్‌జాతి పండ్లను ఎక్కువగా తీసుకోవాలి.

ప్రపంచ స్థాయిలో దృష్టిని ఆకర్షించిన ఇస్రో

-సాధించిన విజయాలు ఇవే..

టి మీడియా, డిసెంబర్ 19 , ఢిల్లీ బ్యూరో: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) భారతదేశానికి గర్వకారణం. గత సంవత్సరం చంద్రయాన్ 3 విజయవంతంగా ల్యాండింగ్ చేయడంతో పాటు అనేక ముఖ్యమైన విజయాలతో ఇస్రో అంతర్జాతీయంగా గుర్తింపు పొందింది. అయితే ఇస్రో 2024 అనేక విజయాలను సాధించింది. చంద్రయాన్ తోనే ప్రపంచాన్ని తనవైపుకి తిప్పుకున్న ఇస్రో.. తన విజయాల పరంపరను కొనసాగిస్తూ ఈ ఏడాది కూడా అనేక విషయాలను సొంతం చేసుకుంది. ఈ విజయాల కారణంగా ఇప్పటికే ప్రపంచ స్థాయిలో దృష్టిని ఆకర్షించింది. ఇస్రో ఈ ఏడాది సాధించిన విజయాల జాబితా ఏమిటంటే..2024 మొదటి రోజు ఉపగ్రహాన్ని ప్రయోగించి చరిత్ర సృష్టించడంలో భారత అంతరిక్ష సంస్థ (ఇస్రో) విజయం సాధించిందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇస్రో జనవరి 1 ప్రయోగించింది. అంతరిక్షంలోని బ్లాక్ హోల్స్ ద్వారా వెలువడే ఎక్స్-కిరణాల మూలాన్ని అధ్యయనం చేసే లక్ష్యంతో పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (%ూూఎ-జ%58) రాకెట్ తన 60వ మిషన్‌లో పేలోడ్ 'ఎక్స్‌పోశాట్'తో సహా మరో 10 ఉపగ్రహాలను విజయవంతంగా అంతరిక్షంలోకి తీసుకెళ్ళింది.2024లో ఇస్రో ఇన్‌శాట్-3డీఎస్ అనే వాతావరణ సూచన ఉపగ్రహాన్ని ప్రయోగించింది. %×చీూూ-3ఇూ% ఉపగ్రహాలు వివిధ వాతావరణ వర్ణపట మార్గాలను ఉపయోగిస్తాయి. దీని ద్వారా భూమి ఉపరితలాన్ని, సముద్రాన్ని పరిశీలించేందుకు ప్రయత్నిస్తుంది. వివిధ డేటా సేకరణ వ్యవస్థల నుంచి వాతావరణ సంబంధిత సమాచారాన్ని సేకరించడానికి ఇది భాగస్వామ్యం చేయబడింది.ఇస్రో తన కొత్త ఉపగ్రహాన్ని 16 ఆగస్టు 2024న విజయవంతంగా ప్రయోగించింది. ఈ రాకెట్ భూ పరిశీలన కోసం వెళ్ళిన కొత్త ఉపగ్రహం %జుఊ%-8ని మోసుకెళ్లింది. దీనితో పాటుడెమోశాట్ అనే చిన్న ఉపగ్రహాన్ని ప్రయోగించారు. ఈ రెండు ఉపగ్రహాలు విపత్తుల అంచనాను అందించే లక్ష్యంతో ప్రయోగించబడ్డాయి. భూమికి 475 కిలోమీటర్ల ఎత్తులో వృత్తాకార కక్ష్యలో తిరుగుతున్నాయి.సూర్యునిపై అధ్యయనం చేసేందుకు భారతదేశం గర్వించదగ్గ అంతరిక్ష సంస్థ ఇస్రో పంపిన ఆదిత్య-ఎల్1 అంతరిక్ష నౌక ఈ ఏడాది తన తొలి ప్రభ కక్ష్యను పూర్తి చేసింది. ఆదిత్య-%ూ%1 మిషన్, లాగ్రాంజియన్ పాయింట్ %ూ%1 వద్ద భారతదేశపు మొట్టమొదటి సౌర అబ్జర్వేటరీ గత సంవత్సరం సెప్టెంబర్ 2, 2023న ప్రారంభించబడింది. అయితే ఈ సంవత్సరం ఆదిత్య-ఎల్1 అంతరిక్ష నౌక తన మొదటి హాలో ఆర్బిట్‌ను పూర్తి చేసింది. ఇది మరో పెద్ద విజయం అని చెప్పవచ్చు

ఏడేళ్లలో 18,714 కిలోమీటర్ల హైవేల నిర్మాణం.

-కేంద్రమంత్రి గడ్కరీ కీలక ప్రకటన..

టి మీడియా, డిసెంబర్ 19 , ఢిల్లీ బ్యూరో: భారతమాల పరియోజన పథకం కింద అక్టోబర్ 31, 2024 నాటికి మొత్తం 26,425 కి.మీ పొడవున హైవే ప్రాజెక్టులు మంజూరు చేసినట్లు రోడ్డు రవాణా %డ% రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 18,714 కి.మీ హైవే ప్రాజెక్టులు నిర్మించినట్లు చెప్పారు. భారతదేశంలో కనెక్టివిటీని మెరుగుపరచడానికి, లాజిస్టిక్ ఖర్చును తగ్గించడానికి 34,800 కి.మీ పొడవుతో కూడిన భారతమాల పరియోజన 2017లో భారత ప్రభుత్వం ఆమోదించబడింది. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (%చీఎూ×%) ఈ ఏడాది అక్టోబర్ 30 వరకు భారతమాల పరియోజన కింద రూ. 4.72 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టిందని ఆయన పేర్కొన్నారు.అలాగే పోర్టు, కోస్టల్ కనెక్టివిటీ రోడ్ల కేటగిరీ కింద 424 కి.మీ పొడవుతో 18 ప్రాజెక్టులు మంజూరు కాగా ఇప్పటి వరకు 189 కి.మీ నిర్మించామని తెలిపారు. గుజరాత్, మహారాష్ట్ర, కర్నాటక, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్‌తో సహా వివిధ తీరప్రాంత రాష్ట్రాల్లోని వివిధ పెద్ద చిన్న ఓడరేవులకు భారత్‌మాల పథకం కింద వివిధ ప్రాజెక్టులు కనెక్టివిటీని అందిస్తున్నాయన్నారు. మరో ప్రశ్నకు సమాధానంగా నితిన్ గడ్కరీ మాట్లాడుతూ.. ఈశాన్య ప్రాంతంలోని జాతీయ రహదారులపై (ఎన్‌హెచ్‌లు) రూ.81,540 కోట్లతో మంజూరైన మొత్తం 3,856 కిలోమీటర్ల పొడవుతో 190 ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయని చెప్పారు.నిర్మాణంలో ఉన్న పనులన్నీ సెప్టెంబరు 2028 నాటికి పూర్తి చేయడానికి షెడ్యూల్ చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలోని అన్ని %చీఎ% పనులకు రాష్ట్రాల వారీగా, సంవత్సరం వారీగా కేటాయింపులు చేయబడతాయన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఈశాన్య ప్రాంతంలో ఎన్‌హెచ్ పనుల కోసం మొత్తం రూ.19,338 కోట్లు కేటాయించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. వీటిలో భూసేకరణను క్రమబద్ధీకరించడం, వివాదాల పరిష్కార యంత్రాంగాన్ని పునరుద్ధరించడం వంటివి ఉన్నట్లు సభలో తెలియజేశారు. తదుపరి జాప్యాన్ని నివారించేందుకు భూసేకరణ, అనుమతుల విషయంలో తగిన సన్నద్ధతతో ప్రాజెక్టులను మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. పనిని వేగవంతం చేయడానికి వివిధ స్థాయిలలో క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పరిధి మార్పు, గడువు పొడిగింపు ప్రతిపాదనల ఆమోదం కూడా వేగంగా జరుగుతోందన్నారు. అంతేకాకుండా, పనుల మంజూరుకు ముందు నెట్‌వర్క్ ప్లానింగ్ గ్రూప్ మదింపు జరుగుతోందని, తద్వారా ప్రాజెక్ట్‌కు సంబంధించిన సమస్యలను ముందుగా గుర్తించిన క్లియరెన్స్‌లు, పరిష్కారానికి ముందుగానే పని చేయవచ్చని నితిన్ గడ్కరీ చెప్పుకొచ్చారు.

భట్టి లెక్కల పద్దు తప్పుల తడకే

-మాజీ మంత్రి హరీశ్ రావు

టి మీడియా, డిసెంబర్ 19 , హైదరాబాద్ :కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోనే లక్ష కోట్ల అప్పు చేసిందని హరీష్ అన్నారు. తొలి ఏడాదిలోనే రూ.1.25 లక్షల కోట్ల అప్పు చేసిందని, ఇదే కొనసాగితే ఐదేండ్లలో అప్పుల్లో మమ్మల్ని మించిపోతారని విమర్శించారు. భూములను కుదువ పెట్టి అప్పులు చేయాలని బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారా లేదా అని ప్రశ్నించారు. రూ.75 కోట్లకు ఎకరం చొప్పున టీజీఐఐసీ భూములను అమ్మేందుకు ప్రయత్నం చేశారని ఆరోపించారు.అసెంబ్లీలో అర్థిక కార్యక్రమాలపై జరిగిన స్వల్పకాలిక చర్చలో పాల్గొన్న హరీశ్ రావు మాట్లాడుతూ, భట్టి తాము అప్పు చేశామని పదే పదే అంటున్నారని, తమ అప్పు కేవలం రూ.4.14 లక్షల కోట్లేనని ఈ సందర్భంగా అన్నారు. కరోనా ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొన్నామని, రూ.39 వేల కోట్లు కరోనా సమయంలో అప్పు తీసుకున్నామని తెలిపారు. కరోనా వల్ల, కేంద్ర వైఖరి వలన ఆదాయం తగ్గిందని, అందుకోసం కొంత అప్పు చేయాల్సి వచ్చిందని అన్నారు. అదే విధంగా గత ప్రభుత్వం తమకు రూ.70 వేల కోట్ల అప్పు ఇచ్చిందని, అది తమ ఖాతాలో ఎలా వేస్తారని ప్రశ్నించారు. ఇవన్నీ తీసేస్తే తాము చేసిన అప్పు కేవలం రూ.4.14 లక్షల కోట్లేనని తెలిపారు.తాము దిగిపోయే నాటికి రాష్ట్ర ఆదాయం రూ.1.53 లక్షల కోట్లు ఉందని హరీష్ రావు అన్నారు. రెవెన్యూ రాబడి, వ్యయం పరంగా చూస్తే తాము కూడా మిగులు బడ్జెట్ రాష్ట్రాన్నే ఇచ్చామని తెలిపారు. తమ ప్రభుత్వం రూ.2.96 లక్షల కోట్ల బడ్జెట్ రాష్ట్రాన్ని కాంగ్రెస్ కు అప్పగించామని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ఏడాదిలోనే రూ.1.25 లక్షల కోట్ల అప్పు చేసిందని తెలిపారు. తమ ప్రభుత్వం 10 ఏళ్లలో రూ.7 లక్షల కోట్ల అప్పు చేస్తే, కాంగ్రెస్ ఐదేళ్లలోనే 7 లక్షల కోట్లు మించి పోతుందని ఎద్దేవా చేశారు. అప్పులపై తాను చెప్పింది తప్పైతే రాజీనామాకు సిద్ధమని సవాల్ విసిరారు.

అబద్దాలు చెప్పడంలో హరీశ్ రావు తర్వాతే ఏవరైనా ..

అబద్ధాలు చెప్పడం హరీష్ రావు తర్వాతే ఎవరైనా అంటూ భట్టి కౌంటర్ ఇచ్చారు. తప్పుడు లెక్కలు చెప్పి సభను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం కట్టిన అప్పే రూ.1 లక్షా 18 వేల కోట్లు అయితే మళ్లీ లక్ష కోట్ల అప్పు చేశామనటం ఏంటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలా అడ్డగోలుగా ఖర్చు చేయలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్లలో ఎప్పుడైనా లక్ష18 వేల కోట్ల అప్పు కట్టారా అని నిలదీశారు. బీఆర్ఎస్ నేతలకు అప్పు తెచచుకోవడం.. దోచుకోవడం.. తినడం తప్ప ఏం చేశారని ప్రశ్నించారు. రాష్ట్ర విభజన నాటికి రాష్ట్ర అప్పు 6 వేల కోట్లే అయినప్పటికీ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని విమర్శించారు.

జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడాపోటీలు

టీ మీడియా, డిసెంబర్ 19, ఖమ్మం స్పోర్ట్స్: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సీఎం మినిస్టర్స్ కప్ 2024 డిస్ట్రిక్ స్పోర్ట్స్ అథారిటీ, ఖమ్మం ఆధ్వర్యంలో ఆర్కే సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ రామకృష్ణ మాస్టర్ స్టూడెంట్స్ వివిధ భాగాల్లో మెడల్స్ సాధించారు అలాగే స్టేట్ లెవెల్ ఈ సంద ర్భంగా ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించారు. క్రీడాకారిణిలు హాజరుకాగా, ఫస్ట్ ప్లేస్ అభినయశ్రీ,. సెకండ్ ప్లీజ్ డి ఇందు, ఫస్ట్ ప్లేస్ ఏ వరుణ్ సెకండ్ ప్లేస్ పి అంజిబాబు సెకండ్ ప్లేస్ దీపక్, ఆదిత్య సీఎం కప్ స్టేట్ లెవెల్ కి ఎంపికైన వారు సిహెచ్ అభినయశ్రీ ఏ వరుణ్ మాస్టర్ రామకృష్ణ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ విజయ డైరీ రోటరీ నగర్ ఖమ్మం

చలికాలంలో ఉదయాన్నే నిమ్మరసం తాగితే అద్భుతమైన ప్రయోజనాలు

టి మీడియా, డిసెంబర్ 19 , ఆరోగ్యము :చలికాలంలో మనకు సీజనల్ వ్యాధులు అనేకం వస్తుంటాయి. దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ ఈ సీజన్‌లో మనల్ని ఇబ్బందులకు గురిచేస్తుంటాయి. కాస్తంత చల్లని నీళ్లను తాగినా చాలు వెంటనే ముక్కు దిబ్బడ వచ్చేస్తుంది. చలికాలంలో ఉదయాన్నే నిమ్మరసం తాగితే కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఇవే..!

చలికాలంలో మనకు సీజనల్ వ్యాధులు అనేకం వస్తుంటాయి. దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ ఈ సీజన్‌లో మనల్ని ఇబ్బందులకు గురిచేస్తుంటాయి. కాస్తంత చల్లని నీళ్లను తాగినా చాలు వెంటనే ముక్కు దిబ్బడ వచ్చేస్తుంది. అలాగే దగ్గు కూడా వస్తుంది. ఈ సీజన్‌లో మన ఇమ్యూనిటీ పవర్ కూడా తగ్గుతుంది. దీనికి తోడు ఎండ తక్కువ ఉంటుంది కనుక మనకు విటమిన్ డి కూడా చాలా తక్కువగా లభిస్తుంది. అయిత